పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745

సంపుటి : 01 | సంచిక : 310 | వరంగల్ | శనివారం, 19 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02

## తెలంగాణ ఎన్ఆర్ఐ కమిషన్ ఏర్పాటుకు

# సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న ప్రవాస తెలంగాణవాసుల (NRI) హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ప్రత్యేక తెలంగాణ NRI కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో కలసి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శ్రీ అద్దంకి దయాకర్ తో కలిసి అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా భేటీ అయిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాస భారతీయుల తరఫున ఈ కీలక ప్రతిపాదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికా, గల్ఫ్ దేశాలు, యూరప్, కెనడా, ఆస్ట్రేలియా సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో లక్షలాది మంది తెలంగాణవాసులు నివసిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబ



డులు, సాంకేతికత, విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల ద్వారా విశేషంగా తోడ్పడుతున్నారని తెలిపారు. అయితే ప్రవాస తెలంగాణవాసులు మరియు వారి కుటుంబాలు ఆస్తి వివాదాలు, భూ సమస్యలు, న్యాయ సహాయం, అత్యవసర పరిస్థితులు, ప్రభుత్వ శాఖలతో సమన్వయం వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా తెలంగాణలో ప్రత్యేక NRI కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వినతిపత్రంలో కోరారు. ఈ కమిషన్ ద్వారా ప్రవాస తెలంగాణవాసుల కోసం ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పెట్టుబడులకు సింగిల్ విండో విధానం, ఆస్తి రక్షణ, విదేశాల్లో అత్యవసర సమన్వయం, ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ NRIలతో ప్రభుత్వ అనుసంధానం వంటి సేవలు అందించవచ్చని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనను పరిశీలిస్తామని, ప్రవాస తెలంగాణవాసుల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఆలోచిస్తుందని పేర్కొన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలంగాణ సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచే దిశగా ఈ వినతిపత్రం ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



## ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతిని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాగణపతికి ప్రత్యేక అర్చనలు, హారతులు సమర్పించి దైవ ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా మరింత విజయవంతంగా ముందుకు సాగాలని మహాగణపతిని ప్రార్థించారు.అదేవిధంగా, పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగాలని, నియోజకవర్గ ప్రజలకు శ్రేయస్సు, సుభిక్షం కలగాలని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని గణనాథుడిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి వేద ఆశీర్వచనం అందించి సత్కరించారు.



## మూడు నెలల కమిషన్ ఒకేసారి చెల్లించాలి

- **నిలువున్నదొడ్డి బియ్యాన్ని తీసుకువెళ్లాలి**
- **రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ బాబు**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ ఎంకే రాథోడ్, లక్ష్మీ భవాని ని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు ఆధ్వర్యంలో కలిసి రావాల్సిన మూడు నెలల కేంద్ర రాష్ట్ర కమిషన్ డబ్బులు ఒకేసారి పది రోజుల్లోగా ఇవ్వాలని కోరారు. జాయింట్ కమిషనర్ స్పందించి తప్పనిసరిగా దసరా పండుగ ఉన్నందువలన డబ్బులు పది రోజుల్లోగా ఇప్పిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రెండు మూడు రోజులలో జిల్లా డిఎస్ఓ లకి అకౌంటు డీటెయిల్స్ కొరకు లెటర్స్ పంపిస్తామని వారు తెలిపారని అన్నారు. దొడ్డు బియ్యం తరుగు కొరకు తమ జిల్లా అడిషనల్ కలెక్టర్లతో లెటర్స్ పంపిస్తే కమిషనర్ ఏమైనా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై భాను గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగయ్య, భాస్కర్ రెడ్డి,వెంకటేశ్ లు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా టీఆర్పీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా

# మాజీ సైనికుడు నరసింహ రాములు

**పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**

**పాలకుర్తి వాణి, జనగామ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జనగామ జిల్లా కమిటీలో నియామకం జరిగింది. జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మాజీ సైనికుడు నరసింహ రాములు నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా నరసింహ రాములు ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర కార్యవర్గం సూచనల మేరకు,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్ ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మల్లన్న మాట్లాడుతూ అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ జనగామ జిల్లాలో పార్టీ నిర్మాణానికి, బలోపేతానికి ప్రత్యేక కృషి చేయాలని కోరుతూ నరసింహ రాములుకు తీన్మార్ మల్లన్న హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నరసింహ రాములు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న కి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్ యాదవ్, ఉమ్మడి జిల్లా ఇంచార్జి పల్లె బోయిన అశోక్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల బిక్షపతి, రాష్ట్ర ,జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని సహించేది లేదని, అందరినీ కలుపుకుంటూ జనగామ జిల్లాలో పార్టీ జెండాను ఎగురవేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క, జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు దండు రాణి, కృష్ణ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు



పాలకుర్తి వాణి

2

మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 19 సెప్టెంబర్ 2026

epaper.palakurthivani.com





# భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని పుణ్యక్షేత్ర మైన సోమేశ్వర స్వామి స్వాగత తోరణం వద్ద నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళా భక్తుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కుంకుమార్చన సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.కుంకుమార్చన కార్యక్రమంతో గణేష్ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మహిళా, భక్తులు పాల్గొన్నారు.

## రెడ్డి పురం విజయలక్ష్మి కాలనీలో...

**హన్మకొండ వాణి, హన్మకొండ :** హన్మకొండ రెడ్డి పురం విజయలక్ష్మి కాలనీ రోడ్ నెంబర్ 2 లో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళా భక్తుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కుంకుమార్చన సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.కుంకుమార్చన కార్యక్రమంతో గణేష్ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మహిళా, భక్తులు కాలనీ వాసులు పాల్గొన్నారు.





## జనగామ బాలాజీ నగర్‌లో...

పాలకుర్తి వాణి, జనగామ : జనగామ పట్టణంలో బాలాజీ నగర్ మూడో వార్డు పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళా భక్తుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కుంకుమార్చన సమర్పించారు. పూజారులు రాజేష్ భార్గవ, లలిత భార్గవలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.కుంకుమార్చన కార్యక్రమంతో గణేష్ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో దూడల శోభారాణి, లగిశెట్టి పద్మావతి, దోసపాటి శ్రీలక్ష్మి, లోనె మంజుల, ఎనగందుల రేణుక, తూముకుంట్ల విజయ, పోగుల కవిత, అయిత రమాదేవి, హరీష, సునీత, గట్టు విజయ, ఆలేటి పద్మ, స్వర్ణలత, మౌనిక, సరళ, పావని, గౌరిగె సత్తెమ్మ, మంగ, రాంపురం అనిత, లక్ష్మి, శ్రీదేవి, భాగ్య, వాణి, అర్జుల సంధ్యారెడ్డి , వీణ, భార్గవి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహా అన్నప్రసాద వితరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తిలో శాంతినగర్‌లో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పాలకుర్తి గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. అన్నదాన కార్యక్రమానికి దాతలుగా కల్లూరి బిక్షపతి -రమాదేవి దంపతులు, టెంట్ హౌస్ సామాగ్రి కమ్మగాని మహేందర్ స్వరూప లు వ్యవహరించారు.ఈ సందర్భంగా క్రాంతి యూత్ అధ్యక్షుడు బండి హరీష్, క్రాంతి యూత్ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు, భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.





# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మార్క్సిస్ట్ లేనినిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతూ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.డి కాసిం, రాష్ట్ర కమిటీ సభ్యులుకా "సుధమల్ల భాస్కర్, చేతుల మీదుగా అక్టోబర్ 29, 30 తేదీలలో హైదరాబాదులో జరిగే పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పైండ్ల యాకన్న, మిట్ట అంజన్న, జన సాంస్కృతిక కళామండలి జనగామ జిల్లా కార్యదర్శి ఎం.డి అబ్బాస్, రేండ్ల ఉమా, బీసీ మహిళ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు దుంపల లక్ష్మి, ఎండి నబీన్ సాబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాలు, కళాశాలలో రబ్బీ బాల్స్ పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలు, కళాశాలలో రబ్బీ బాల్స్ అందజేశారు. రబ్బీ అసోసియేషన్ జనగాం జిల్లా చైర్మన్ పుస్కూరి శ్రీనివాస్ రావు (మాజీ జనగాం జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్) పాఠశాలలకు రబ్బీ బాల్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు రబ్బీ క్రీడ అభివృద్ధికి అసోసియేషన్ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్,ఉపాధ్యక్షులు,మామిండ్ల సోమల్లు,ప్రధాన కార్యదర్శి బాలబోయిన సందీప్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రావుల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శి జోడు సంతోష్,కోశాధికారి బాలబోయిన నరేష్, కమిటీ సభ్యులు బెల్లంకొండ సాయి కుమార్, నరేష్,నోముల శ్రీకాంత్, అరకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూములు, ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరపాలి : కాంగ్రెస్

**పాలకుర్తి వాణి, జనగామ :** 22ఏ నిషేధిత భూములు, ప్రభుత్వ-అసైన్డ్ భూములు, ధరణి రికార్డులు, భూ బదలాయింపులపై సమగ్ర విచారణ జరిపి ప్రతి ఎకరా భూమి లెక్క తేల్చాలని కోరుతూ జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ నూక కిరణ్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో సెంటు భూమి కూడా లేని వారికి పదేళ్లలో వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాలని డిమాండ్ చేశారు.డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ, YTDA మెంబెర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ నరేందర్ పవార్, జిల్లా సీనియర్ నాయకులు మల్లారెడ్డి, RTA మెంబెర్ అభి గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి భాస్కర్, మహిళా నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ భూముల పాత, ప్రస్తుత రికార్డులు, రిజిస్ట్రేషన్లు, యాజమాన్య మార్పులను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341